


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :119 | గురువారం ఆగస్ట్ 20, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5



## అంతరిక్ష పరిశోధనల్లో చైనా మరో కీలక ముందడుగు

- 'జూక్-3' రాకెట్‌ను విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టిన చైనా
- ప్రయోగం అనంతరం తొలి దశను భూఉపరితలంపై సురక్షితంగా ల్యాండ్ చేసింది
- దాదాపు 66.1 మీటర్ల పొడవు, 9 ఇంజిన్లతో రాకెట్
- గాన్సు ప్రావిన్స్‌లోని మిన్‌చిన్ కౌంటీలో తొలి దశ ల్యాండింగ్

2లో

## కుటుంబం గురించే ఎక్కువ చెప్పా కానీ..: ఆత్మకథపై సోనియా గాంధీ

- ఎ జర్నీ ఆఫ్ లవ్' పేరుతో సోనియా గాంధీ ఆత్మకథ
- నవంబర్ 10న పుస్తకం ప్రచురితం
- తొలిసారి తన వ్యక్తిగత జీవితంపై మనసు విప్పనున్న సోనియా
- రాజకీయాల్లోకి రావడానికి హృదయవిదారక ఘటనలు, నష్టాలే కారణం



2లో

# తెలంగాణ ఇంటర్ బోర్డు ఆఫీసులో విజిలెన్స్ అధికారుల సోదాలు

- నాంపల్లిలోని ఇంటర్ బోర్డు ఆఫీసులో విజిలెన్స్ సోదాలు
- 2019 ఇంటర్ ఫలితాల గందరగోళంపై విచారణ
- గ్లోబరీనా కంపెనీ టెండర్ ప్రక్రియపై అధికారులు ఆరా
- మాజీ ఇంటర్ సెక్రటరీ అశోక్ ను విచారించిన విజిలెన్స్
- గ్లోబరీనా సంస్థ ఆఫీసుల్లో కూడా తనిఖీలు
- నీట్ ఫలితాల వ్యవహారంలో గ్లోబరీనా పేరు తెరపైకి
- 2019 ఫలితాల డేటా ప్రాసెసింగ్, టెండర్లపై పరిశీలన
- అవకతవకల ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు ముమ్మరం




### సోదాల ముఖ్యాంశాలు

- 2019 ఇంటర్ ఫలితాల గందరగోళం
- గ్లోబరీనా కంపెనీ పాత్రపై విచారణ
- టెండర్ ప్రక్రియలో అవకతవకల అనుమానాలు
- కీలక పత్రాలు, డేటా స్వాధీనం చేసుకునే అవకాశం



### అధికారుల దృష్టి ఈ అంశాలపై

- గ్లోబరీనా సంస్థకు ఎలా టెండర్ ఇచ్చారు?
- డేటా ప్రాసెసింగ్‌లో ఎలాంటి లోపాలు జరిగాయి?
- అధికారులు, ప్రైవేట్ సంస్థల మధ్య సంబంధాలపై ఆరా
- విద్యార్థుల భవిష్యత్తుతో సంబంధం ఉన్న వ్యవహారం

**ప్రజా ప్రయోజనాల కోసం పారదర్శక విచారణ -- బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు**



## మేయర్, మున్సిపల్ ఛైర్మన్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు

- పురపాలక శాసనముల సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
- శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి పొంగూరు నారాయణ
- ప్రత్యక్ష విధానంతో వేగవంతమైన నిర్ణయాలకు అవకాశం
- పట్టణాభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహానికి దోహదం

2లో




## గచ్చిబౌలి పీఎస్ పరిధిలో డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు


హైదరాబాద్: నగరంలోని గచ్చిబౌలి పీఎస్ పరిధిలో ఎస్‌వోటీ, స్థానిక పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టి డ్రగ్స్ రాకెట్‌ను గుట్టురట్టు చేసినట్లు శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ముగ్గురు ప్రధాన డ్రగ్స్ సరఫరాదారులను అరెస్టు చేసి వారి వద్ద కొనుగోలు చేస్తున్న 16 మందిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

2లో

# త్యాగం మీది... అండ మాది

- వెలిగొండ నిర్వాసితులకు మరో రూ.200 కోట్ల పరిహారం
- నిర్వాసిత కుటుంబాలకు చెక్కు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఇప్పటి వరకూ రూ.518 కోట్లు పరిహారం చెల్లింపు

**అమరావతి, ఆగస్ట్ 19 :** వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభోత్సవానికి గడువు దగ్గర పడుతున్న వేళ... నిర్వాసిత గ్రామాల ప్రజలకు పరిహారం అందిస్తూ ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయి త్యాగాలు చేసిన నిర్వాసిత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. జూన్ 27న రూ.300కోట్లు అందించిన ప్రభుత్వం...బుధవారం ముంపు బాధితులకు మరో రూ.200 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం అందించింది.



2లో

## అవయవదాత కుటుంబాలకు రూ.లక్ష సాయం



2లో

- శాసనసభలో మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లు ఆమోదం
- బ్రెయిన్‌డెడ్ వ్యక్తుల కుటుంబాలకు ఆర్థిక సాయం పెంపు ప్రతిపాదన
- రాష్ట్రంలో 5,920 మంది అవయవాల కోసం నిరీక్షణ
- కొత్త నిబంధనలతో 'స్వాప్ దానం'కు చట్టబద్ధ అవకాశం

## రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం



2లో

- స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లపై హర్షం
- తాడేపల్లిలో బీసీ నేతల ఆధ్వర్యంలో సంబరాలు
- చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకమన్న మంత్రి సవిత

## ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య.. 27 సార్లు పొడిచిన నిందితుడు:

నల్గొండ: సంచలనం సృష్టించిన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య కేసులో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ కీలక విషయాలు వెల్లడించారు.



2లో

## రానున్న ఎన్నికల్లో పరకాల నుంచే పోటీ చేస్తా: కొండా సుస్మితా పటేల్

గీసుగొండ: రానున్న ఎన్నికల్లో పరకాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ స్పష్టం చేశారు. బుధవారం దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను గీసుకొండలో కొండా అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుస్మితా పటేల్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్ఠానం పార్టీ టికెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా పరకాల నుంచే బరిలో దిగుతానని అన్నారు.



## రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు.. కొండా సురేఖ కుమార్తెకు కాంగ్రెస్ నోటీసులు



2లో

## 22ఏ భూముల అంశం.. పొంగులేటిని బర్తరఫ్ చేయాలి: హరీశ్‌రావు



- 22ఏ నిషేధిత భూముల జాబితాపై హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు
- 30, 40 ఏళ్లుగా లేని సమస్య ఇప్పుడే ఎందుకు వచ్చిందని ప్రశ్న
- 22ఏ జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లు చేసి.. మళ్లీ జాబితాలో పెట్టారన్న ఆరోపణ
- 10 రోజుల క్రితం ఒక్క ఎకరా కూడా 22ఏలో పెట్టలేదన్న పొంగులేటి
- ఇప్పుడు అధికారులు తప్పు చేశారంటున్నారని విమర్శ

2లో

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## మార్పుల ముంగిట్లో బీజేపీ!

జూలైలో అపూర్వ ప్రకంపనలు సృష్టించిన విద్యార్థుల నిరసనలు, ఆ తర్వాత నినాదాల హోరులో కొట్టుకుపోయిన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు, బంకీపూర్ సహా మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నిక ఫలితాల తీరుతెన్నుల తర్వాత భారతీయ జనతా పార్టీ, కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలిలో ఏమైనా మార్పు వచ్చిందా? ఇదే ఇప్పుడు దేశ రాజధానిలో ఒక ప్రధాన చర్చనీయాంశంగా ఉన్నది. ప్రస్తావిత పరిణామాల ప్రభావం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లోనూ తీవ్ర స్థాయిలో ఉన్నదని చెప్పక తప్పదు. సమాజంలో వస్తున్న మార్పులపై ఉలిక్కిపడినట్లు కనపడిన ఆర్‌ఎస్‌ఎస్ ఉన్నట్లుండి దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువతను, విద్యార్థులను సమీకరించే కార్యక్రమంలో పడింది. సోమవారం నుంచి విశాఖపట్టణం పొలిమేరల్లోని గుడిలోవలో మూడు రోజుల పాటు జరిగే ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారత సమన్వయ బైఠక్ సమావేశంలో బీజేపీతో సహా ఆరెస్సెస్‌కు చెందిన 32 అనుబంధ సంఘాలు హాజరవుతున్నాయి. ఈ సమావేశాల్లో కూడా 'జన్ జడ్, యువతతో సంబంధాలను ఎలా మెరుగుపరుచుకోవాలి?' అన్నదే ప్రధాన అజెండా. 2027 మార్చి నాటికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో భారీ అంతర్గత మార్పుల క్రమం పూర్తయి కొత్త నాయకత్వంతో ప్రజల ముందుకు సరికొత్తగా వచ్చే తరుణంలో గుడిలోవ సమావేశాలు జరుగుతున్నాయి. ఇవి 'సంఘ్' పరిణామ క్రమంలో కీలక భూమిక నిర్వహించనున్నాయి. 'సంఘ్'తో పాటు భారతీయ జనతా పార్టీలో పరివర్తనానికి కూడా ఈ సమావేశాలు దోహదం చేసే అవకాశాలు లేకపోలేదు.

పన్నెండేళ్ల క్రితం భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం చోటుచేసుకున్న పరిణామాల ప్రభావం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌పై కూడా ఉన్నదనడంలో సందేహం లేదు. 32 అనుబంధ సంఘాల్లో బీజేపీ ఒకటి అని 'సంఘ్'లో కొందరు భావించవచ్చు కాని ఈ పన్నెండేళ్ల కాలంలో కేంద్రంలో మోదీ నాయకత్వంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీయే 'సంఘ్' రూపురేఖలను మార్చిందని చెప్పడానికి ఆస్కారం లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వంలోని సమస్త మంత్రిత్వ శాఖల్లోనూ 'సంఘ్' బాధ్యులు చేరడం ఒక ఎత్తు అయితే ప్రభుత్వం చేసే తప్పిదాలు, దుశ్చర్యల బాధ్యత కూడా 'సంఘ్' స్వీకరించాల్సి రావడం మరో ఎత్తు. పాకిస్థాన్ వెళ్లి మహమ్మదాలీ జిన్నాకు ఘనంగా నివాళు లర్పించినందుకు నాటి బీజేపీ అగ్రనేత లాల్‌కృష్ణ అడ్వాణీని రాజీనామా చేయించిన ఘనత 'సంఘ్'కు దక్కింది. మరి అటువంటి నైతిక, సైద్ధాంతిక ఆధిపత్యాన్ని ప్రస్తుత పరిస్థితుల్లో చలాయించగల శక్తి 'సంఘ్'కు ఉన్నదా? ఇదీ ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. ప్రభుత్వ నియామకాల్లోనూ, పొత్తుల నిర్ణయంలోనూ, అభ్యర్థుల ఎంపికలోనూ కీలక భూమిక నిర్వహించిన 'సంఘ్' ఇవాళ ప్రభుత్వాన్ని ప్రశ్నించగలదా, నిలదీయగలదా అన్నదే కీలక ప్రశ్న. విద్యార్థులు, యువజనుల ఆందోళనను పాలకులు పట్టించుకోవాలని, విధాన నిర్ణయాల్లో తప్పిదాలు జరిగాయని మోదీ సర్కార్ అంగీకరించాలని ఆర్‌ఎస్‌ఎస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భాగవత్ పదే పదే చెబుతున్నది. మరి ప్రభుత్వం ఎంతవరకు ఆత్మ విమర్శ చేసుకుంటున్నది? ఇది విస్మరించలేని విషయం. ఇవాళ రాహుల్‌గాంధీ సహా ప్రతిపక్ష నేతలు కొందరు బీజేపీతో సహా ఆర్‌ఎస్‌ఎస్‌ను రాజకీయాల బరిలోకి లాగి వాటి సైద్ధాంతిక స్పష్టతను ప్రశ్నిస్తున్నారు. తద్వారా ఆరెస్సెస్, బీజేపీని వారు ప్రజా న్యాయస్థానంలో నిలబెడుతున్నారనేది స్పష్టం. ప్రతిపక్షాలే కాదు, ప్రజలు కూడా 'సంఘ్', బీజేపీ మధ్య పెద్ద తేడా చూడని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో ఆర్‌ఎస్‌ఎస్ తన భావి సైద్ధాంతిక భూమికను నిర్ణయించుకోవడంతో పాటు తన అనుబంధ విభాగమైన బీజేపీని కూడా భావి అవసరాలకు తగ్గట్లు మార్చగలదా లేదా అన్నది తేలవలసి ఉన్నది.

నిజానికి ఒక దశలో, తనకు, అర్‌ఎస్‌ఎస్ తోడ్పాటు అవసరం లేదని బీజేపీ వాదించే పరిస్థితి ఏర్పడింది. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంలో అప్పటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా మాట్లాడుతూ 'మొదట్లో అంత సామర్థ్యం లేనప్పుడు ఆర్‌ఎస్‌ఎస్ అవసరం మాకు ఉండేది. ఇవాళ మా పార్టీ బాగా విస్తరించింది. తన కాళ్లమీద తాను నిలబడింది. ఇక బీజేపీ తనను తాను నిర్వహించుకోగలదు' అని స్పష్టం చేశారు. అమిత్ షా వ్యూహరచన పుణ్యమా అని ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా 14 కోట్ల మంది సభ్యులతో అవతరించిన బీజేపీ ఎన్నికలను అవలీలగా గెలిచేందుకు ఒక భారీ యంత్రాంగాన్నే రూపొందించుకుంది. బీజేపీకి తిరుగులేకుండా చేసేందుకు ప్రత్యర్థి పార్టీలను నయానా భయానా వశపరుచుకోవడమో, తుత్తునియలు చేయడమో చేయగలిగింది.

ఎడిటర్ చైతన్య

## అవయవదాత కుటుంబాలకు రూ.లక్ష సాయం

మొదటిపేజీ తరువాయి

**శాసనసభలో మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లు ఆమోదం**

**బ్రెయిన్‌డెడ్ వ్యక్తుల కుటుంబాలకు ఆర్థిక సాయం పెంపు ప్రతిపాదన**

**రాష్ట్రంలో 5,920 మంది అవయవాల కోసం నిరీక్షణ**

**కొత్త నిబంధనలతో 'స్వాప్ దానం'కు చట్టబద్ధ అవకాశం**

**అమరావతి, ఆగష్టు 19 :**
జీవన్మృతుల అవయవదానానికి ముందుకొచ్చే కుటుంబాలకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.10 వేల నుంచి రూ.లక్షకు పెంచే ప్రతిపాదనను ముఖ్యమంత్రి పరిశీలనకు పంపినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం శాసనసభలో మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లు-2026ను ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది.

చికిత్స కేంద్రాల విస్తరణ

రాష్ట్రంలో 5,920 మంది అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారని మంత్రి తెలిపారు. మార్పిడి కేంద్రాల సంఖ్యను 3 నుంచి 9కి పెంచామని, 12 బోధనాసుపత్రుల్లోనూ ఈ సేవలను విస్తరిస్తామని చెప్పారు. అర్హులైన దాతల కుటుంబ సభ్యులకు ఒప్పంద ఉద్యోగాల కల్పనను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

స్వాప్ దానం, అక్రమాలపై కఠిన చర్యలు

కొత్త చట్టంతో దగ్గరి బంధువుల పరిధిని విస్తరించడంతో పాటు రెండు కుటుంబాల మధ్య 'స్వాప్ దానం'కు అవకాశం కల్పించామని వివరించారు. అవయవాల అక్రమ విక్రయాలు, వ్యాపారానికి పాల్పడితే 10 ఏళ్ల వరకు జైలు, రూ.కోటి వరకు జరిమానా విధిస్తామని మంత్రి తెలిపారు.

## రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగష్టు 19 :**
స్థానిక సంస్థల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ ఎల్లప్పుడూ బీసీల అభ్యున్నతికే ప్రాధాన్యతనిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

**చారిత్రాత్మక నిర్ణయం**

గతంలో ఎన్టీఆర్ 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వగా, సీఎం చంద్రబాబు దానిని 34 శాతానికి పెంచారని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో తగ్గిన రిజర్వేషన్లను తిరిగి 34 శాతానికి పెంచడం చారిత్రాత్మక నిర్ణయమని ఆమె కొనియాడారు.

**పదవుల్లో ప్రాధాన్యత**

ఈ నిర్ణయంతో స్థానిక సంస్థల్లో బీసీలకు పూర్తిస్థాయిలో పదవులు లభిస్తాయని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి గురుమూర్తి, పేరేపి ఈశ్వర్, మల్లెల ఈశ్వర్, పలువురు నేతలు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య.. 27 సార్లు పొడిచిన నిందితుడు:

మొదటిపేజీ తరువాయి

జల్సాలకు అలవాటుపడిన ఇద్దరు విద్యార్థులు ప్రిన్సిపల్ ఇంటికి దొంగతానికి వెళ్లారని చెప్పారు. ఈ క్రమంలో గోడదూకి ఇంట్లో ప్రవేశించి చోరీకి పాల్పడిన విద్యార్థిని రూపారెడ్డి గుర్తించడంతో తన వెంట తీసుకెళ్లిన కత్తితో ఆమెను హత్య చేశాడన్నారు. స్కూల్ ఫీజుల వసూళ్లు జరుగుతుండటంతో ప్రిన్సిపల్ ఇంట్లో డబ్బు ఉంటుందని భావించి ఐదు రోజుల ముందు నుంచే చోరీకి ప్లాన్ చేశారన్నారు. నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో హత్య కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు.

"రూపారెడ్డి హత్య కేసుపై ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టాం. దీని వెనుక పాత నేరస్థులు, సైకోలు ఉన్నారేమోనని విచారించాం. ఆ ప్రాంతంలోని సుమారు 70 సీసీ కెమెరాలను పరిశీలించాం. వాటి ఆధారంగానే పారిపోతున్న నిందితులను గుర్తించాం. రూపారెడ్డి చివరిసారిగా ఆమె పిన్నితో మాట్లాడుతూ బాబు అనే పదం వాడారు. దీంతో ఆ దిశగా దర్యాప్తు చేపట్టాం. ఎవరితో ఆమె అలా మాట్లాడారనే విషయంపై ముందుకెళ్లాం. స్కూల్‌లో పిల్లలను కూడా అలా అంటారేమోనని అక్కడ విచారించాం. ప్రిన్సిపల్ హత్య తర్వాత నాలుగురోజులు ఆ స్కూల్‌కు సెలవులు ఇచ్చారు. రీఓపెన్ తర్వాత గైర్హాజరైన 13 మంది విద్యార్థుల గురించి ఆరా తీశాం. వారిలో ఐదుగురు పదోతరగతి విద్యార్థులు ఉన్నారు. అందులో ఇద్దరు రెండు మూడు రోజుల నుంచి డబ్బు ఖర్చు చేస్తూ జల్సాలు చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. వారిని అదుపులోకి తీసుకుని విచారించాం. నిందితుల్లో ఒకరి వద్ద రూ.1.54 లక్షల నగదు, ఐఫోన్ ఉన్నట్లు గుర్తించాం. నగదు ఎక్కడిదని ప్రశ్నించగా తల్లిదండ్రులు ఇచ్చినట్లు చెప్పాడు. ఆ నోట్లపై రక్తపు మరకలు ఉన్నాయి. వాటి నమూనాలను ల్యాబ్‌కు పంపిస్తే మనిషి రక్తంగా తేలింది.

**రూపారెడ్డి**

నిందితుల్లో ఒకడు అదే స్కూల్ హాస్టల్‌లో ఉండేవాడు. గతంలో అతడి బ్యాగ్‌లో కొంత డబ్బు, సెల్‌ఫోన్ దొరకడంతో ప్రిన్సిపల్ రూపారెడ్డి, టీచర్లు మందలించి డేస్కాలర్‌గా మార్చారు. ఆ సమయంలో తల్లిదండ్రుల ముందు అతడిని మందలించారు. ఈ క్రమంలో ప్రిన్సిపల్‌పై కక్ష పెంచుకున్నాడు. నిందితుడికి ఆల్కహాల్ అలవాటు, బైక్‌లపై మోజు ఉంది. నెల క్రితం గోవా టూర్‌కి వెళ్లాడు. ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఆశతో ఐదురోజుల ముందు నుంచే రూపారెడ్డి ఇంట్లో దొంగతనానికి ప్లాన్ వేసుకున్నారు. సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఏ సమయంలో చోరీ వెళ్లాలనే విషయాలపై చర్చించుకున్నారు. ఈనెల 11న స్కూల్ నుంచి వచ్చిన తర్వాత నిందితులు ఇద్దరూ కలిసి ప్రిన్సిపల్ ఇంటికి వెళ్లారు. అందులో ఒకరు మాస్క్ పెట్టుకుని గోడదూకి లోపలికి వెళ్లాడు. ఈ క్రమంలో మాస్క్ ఊడిపోవడం, ప్రిన్సిపల్ గుర్తుపట్టడంతో ఆమెను హత్య చేశాడు. 27 సార్లు కత్తితో పొడిచాడు. ఆ సమయంలో ఆమె ఫోన్ కిందపడటంతో దాన్ని తీసుకెళ్లిపోయారు. నిందితుల నుంచి రూ.1.54 లక్షల నగదుతో పాటు ఐఫోన్, రూపారెడ్డి మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నాం. నిందితులు మైనర్లు అయినందున వారిని జువైనల్ జస్టిస్ బోర్డుకు పంపిస్తాం" అని ఎస్పీ వివరించారు.

## అంతరిక్ష పరిశోధనల్లో చైనా మరో కీలక ముందడుగు

మొదటిపేజీ తరువాయి

అంతరిక్ష పరిశోధనల్లో చైనా మరో కీలక ముందడుగు వేసింది. 'జూక్-3' (ఫ్లబనబవ-3) రాకెట్‌ను విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి పంపి.. తొలి దశ విడిపోయిన అనంతరం తిరిగి భూఉపరితలంపై స్వాధీనం చేసుకుంది. బుధవారం డోంగ్‌ఫెంగ్ వాణిజ్య అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఈ ప్రయోగం చేపట్టింది.

దాదాపు 66.1 మీటర్ల పొడవైన ఈ రాకెట్ మొదటి దశ తొమ్మిది ఇంజిన్లు కలిగి ఉంది. ప్రయోగం అనంతరం తొలి దశ విడిపోయి గాన్సు ప్రావిన్స్‌లోని మిన్‌చిన్ కౌంటీలో సురక్షితంగా ల్యాండ్ అయింది. రాకెట్ తొలి దశను చైనా తిరిగి స్వాధీనం చేసుకోవడం ఇది రెండోసారి అయినప్పటికీ.. భూమిపై విజయవంతంగా ల్యాండ్ చేయడం ఇదే తొలిసారి. ఈ ఏడాది జులై 10న 'లాంగ్ మార్చ్-10బీ' రాకెట్ తొలి దశ సముద్రంలో ల్యాండ్ అయింది. తాజా ప్రయోగంలో భూ ఉపరితలంపైనే స్వాధీనం చేసుకున్నారు. అమెరికాకు చెందిన స్పేస్‌ఎక్స్(రాజూఖుఎవశ), బ్లూ ఆరిజిన్ (దీశ్రీబవ ూతీఱస్త్రఱఅ) సంస్థలు 2015 నుంచే రాకెట్ తొలి దశలను తిరిగి ల్యాండ్ చేసి పునర్వినియోగిస్తున్నాయి. రాకెట్ పునర్వినియోగం వల్ల ప్రయోగాల వ్యయాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంది.

## కుటుంబం గురించే ఎక్కువ చెప్పా కానీ..:

మొదటిపేజీ తరువాయి

దశాబ్దాలపాటు ప్రజా జీవితంలో ఉన్న కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ .. తన వ్యక్తిగత జీవితం గురించి తొలిసారి మనసు విప్పనున్నారు. 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పేరిట తన ఆత్మకథను తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. అది నవంబర్ 10న ప్రచురితం కానుంది. ఈ నేపథ్యంలో సోనియా మాటలను ప్రచురణకర్త ఆల్‌ఫ్రెడ్ గుర్తుచేసుకున్నారు.

సోనియా అనూహ్యంగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. అప్పటివరకు ప్రజాజీవితానికి దూరంగా ఉన్న తనను.. హృదయవిదారక ఘటనలు, నష్టాలు రాజకీయాలవైపు లాగాయని సోనియా గుర్తుచేసుకున్నారు. ఈ ఆత్మకథ రాయడం, తన మనసులోతుల్లో దాచుకున్న అనుభవాలను రాబట్టడం అంత సులువుగా జరగలేదన్నారు. తన ప్రయాణంలోని ఆనందాలు, నిరాశల సమాహారమే ఈ పుస్తకం అని పేర్కొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జీవిత భాగస్వామిగా, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతగానే సోనియాగాంధీ అందరికీ సుపరిచితురాలు. రాజీవ్‌తో ప్రేమ, పెళ్లి, భారత్‌కు రావడం, ఇలా తన జీవితానికి సంబంధించి ఎన్నో విశేషాలను ఈ పుస్తకం రూపంలో సోనియా (రాశీఅఱఖ +ఘఅఎస్త్రఱ) వెల్లడించనున్నారు. తన అత్త, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య, ఆ తర్వాత భర్త రాజీవ్‌గాంధీ హత్య తన జీవితాన్ని ఎలా మార్చాయో పుస్తకంలో ప్రస్తావించారు.

## గ్రూప్-1 నియామకాల్లో భారీ అక్రమాలు

మొదటిపేజీ తరువాయి

**ఓఎంఆర్ స్లిప్పుల ట్యాంపరింగ్**

ఓఎంఆర్ స్లిప్పుల్లో భారీగా మార్పులు చేర్పులు జరిగాయని, వైట్నర్ వాడినట్లు ఫోరెన్సిక్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అనేక పత్రాలపై సంతకాలు కూడా లేకపోవడం అక్రమాలకు పరాకాష్ట అని విమర్శించారు.

**సీసీ కెమెరాలు లేని గదులు**

పేపర్లు దిద్దే ప్రాంతాల్లో రోజుశ్రీవఅం తరబడి సీసీ కెమెరాలు లేకుండా మొబైల్ ఫోన్లను అనుమతించారని వివరించారు. పరీక్ష రాసిన అభ్యర్థిని సైతం ఎగ్జామినర్‌గా నియమించిన ఘోరాలు వెలుగుచూశాయని తెలిపారు.

**పటిష్ట వ్యవస్థల రూపకల్పన**

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కమిషన్‌లో కట్టుదిట్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వ్యవస్థల పట్ల ప్రజల్లో విశ్వాసం పునరుద్ధరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

**కఠిన చర్యలకు నిర్ణయం**

ఈ కుంభకోణంపై పూర్తిస్థాయిలో విశ్లేషించి చట్టపరమైన తదుపరి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. యువత భవిష్యత్తును నాశనం చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష తప్పదని హెచ్చరించారు.

## త్యాగం మీది... అండ మాది

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు శాసన సభ ఆవరణలో నిర్వాసిత కుటుంబాలకు రూ.200 కోట్ల చెక్కును అందజేశారు. ఇప్పటి వరకూ వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.518 కోట్లను పరిహారంగా అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ప్రాజెక్టుల నిర్మాణం కోసం రైతులు, నిర్వాసితులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తోందని వ్యాఖ్యానించారు. మిగతా పరిహారం సొమ్మునూ త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు. వెలిగొండ నిర్వాసితులను ఆదుకున్నది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మంచి చేసే ప్రభుత్వాలను గుర్తించాలని అన్నారు. భూములు, ఇళ్లను కోల్పోయిన తమకు ప్రభుత్వం అండగా నిలిచి పరిహారం అందించడం పట్ల నిర్వాసితులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

**రూ.518 కోట్ల మేర పరిహారం అందజేత**

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సర్వం కోల్పోతున్న బాధితులకు అన్ని విధాలా అండగా నిలిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. సొంతంగా ఇళ్లు నిర్మించుకున్నందుకు గానూ ఓటీఎస్ కింద 2,557 కుటుంబాలకు ప్రభుత్వం రూ.318 కోట్ల మేర పరిహారం ఇప్పటికే చెల్లించింది. మరో 1,600 కుటుంబాలకు ఓటీఎస్ కింద రూ.200 కోట్లు పరిహారానికి సంబంధించి చెక్కును బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వాసితులకు అందించారు. దీంతో నిర్వాసితులకు ఇప్పటి వరకు పరిహారం కింద 4,157 కుటుంబాలకు రూ.518 కోట్లను ప్రభుత్వం చెల్లించినట్టైంది. నిర్వాసితుల కోసం 7 పునరావాస కాలనీల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. వేములకోట మినహా మిగిలిన 6 కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. దీంతో ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో నిర్మించిన ఇళ్లకు తరలి వెళ్తున్నాయి.

## గచ్చిబౌలి పీఎస్ పరిధిలో డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు

మొదటిపేజీ తరువాయి

నిందితుల నుంచి రూ.16.40 లక్షల విలువైన 95.41 గ్రాముల ఎండీఎంఏ, 50 గ్రాముల ఓజీ కుష్ గంజాయితో పాటు 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

"ఆగస్టు 11న వట్టినాగులపల్లి కింగ్‌డమ్ పబ్ రోడ్డు వద్ద డ్రగ్స్ విక్రయిస్తున్న యశ్వంత్ సాయి షణ్ముఖ్ అనే పెడ్లర్‌ను అదుపులోకి తీసుకున్నాం. విచారించగా డ్రగ్స్ మూలాలు బెంగళూరు, కేరళలో ఉన్నట్లు వెల్లడైంది. వెంటనే మా ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఈనెల 18న కేరళలోని త్రిస్సూర్‌లో మహమ్మద్ రజల్ అబ్దుల్ గఫూర్‌ను అరెస్ట్ చేశాం. విచారణలో ఓ నైజీరియన్ నుంచి డ్రగ్స్ తెచ్చినట్లు అతడు తెలిపాడు.

బెంగళూరులో నవీన అనే మహిళా పెడ్లర్‌ను పోలీసులు అరెస్ట్ చేశాం. ఆమె ఇంట్లో సోదాలు నిర్వహించి భారీగా మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నాం. నిందితురాలిని విచారించగా.. కేరళలో ఉండే తన స్నేహితుడు అనేశ్వర్ ద్వారా డ్రగ్స్ సేకరించి ఇక్కడ విక్రయిస్తున్నట్లు అంగీకరించింది. పట్టుబడిన నిందితులందరిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశాం. ఈ నెట్‌వర్క్‌పై దర్యాప్తు మరింత ముమ్మరంగా కొనసాగుతోంది. మాదకద్రవ్యాల సరఫరాపై ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100, సైబరాబాద్ పోలీసుల వాట్సప్ నెంబర్ 8712663061కు ఫిర్యాదు చేయాలి" అని డీసీపీ సూచించారు.

## రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు.. కొండా సురేఖ కుమార్తెకు కాంగ్రెస్ నోటీసులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్‌కు కాంగ్రెస్ పార్టీ నోటీసులు జారీ చేసింది. దీనిపై మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆదేశించింది. కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మిత చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్ఠానం పార్టీ టికెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా పరకాల నుంచే బరిలో దిగుతానని ఆమె అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఉద్దేశించి కూడా పలు విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో వివరణ కోరుతూ టీపీసీసీ నోటీసులు జారీ చేసింది.

మరోవైపు వనపర్తి నియోజకవర్గంలో ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి సైతం టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నోటీసులు జారీ చేసింది. మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఎల్బీ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నేత జక్కిడి ప్రభాకర్‌రెడ్డిపై టీపీసీసీ సస్పెన్షన్ వేటు వేసింది. పలువురిని వ్యక్తిగతంగా దూషించడంతో ఆయన్ను సస్పెండ్ చేసింది.

## 22ఏ భూముల అంశం.. పొంగులేటిని బర్తరఫ్ చేయాలి: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రభుత్వం మెడలు వంచి ప్రజల ఆస్తులకు రక్షణగా ఉంటామని బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 22ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 30, 40 ఏళ్లుగా లేని సమస్య ఇప్పుడే ఎందుకు వస్తోందని ప్రశ్నించారు.

"22ఏ జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లు చేసి మళ్లీ 22ఏ జాబితాలో పెట్టారట. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటికి రియల్ ఎస్టేట్ తెలిస్తే.. బీఆర్‌ఎస్‌కు పోరాటం తెలుసు. సమస్యను పరిష్కరిస్తారా.. ప్రజల కాళ్ల కింద నలిగిపోతారా?ఒక్క ఎకరా కూడా 22ఏ కింద పెట్టలేదని 10 రోజుల క్రితం పొంగులేటి చెప్పారు. ఇప్పుడు అధికారులు తప్పు చేశారంటున్నారు.

నిషేధిత జాబితా గురించి 4 నెలల క్రితమే సీఎం రేవంత్‌కు చెప్పానని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. ఆయన చెప్పినపుడే సీఎం ఎందుకు స్పందించలేదు?రేవంత్, పొంగులేటికి తెలిసే జరిగిందని స్పష్టంగా అర్థమవుతోంది. కోట్లాది ప్రజల ఆస్తులను ఇలా పెట్టే ధైర్యం అధికారులకు ఉంటుందా?చీటికి మాటికి విచారణలు చేసే రేవంత్‌రెడ్డి.. దీనిపై ఎందుకు స్పందించడం లేదు?సీఎంకు సంబంధం లేకపోతే పొంగులేటిని బర్తరఫ్ చేయాలి. 22ఏలో ఏయే భూములు పెట్టారో వాటిని తొలగిస్తే సరిపోతుంది. ప్రభుత్వం స్పందించకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం" అని హరీశ్‌రావు హెచ్చరించారు.

## మేయర్, మున్సిపల్ చైర్మన్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగష్టు 19 :**
ఆంధ్రప్రదేశ్‌లో మేయర్, మున్సిపల్ చైర్మన్‌ల ఎంపికకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించేందుకు వీలు కల్పించే పురపాలక శాసనములు 4వ సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సభలో ప్రవేశపెట్టారు. 2005 నుంచి కొనసాగుతున్న పరోక్ష ఎన్నికల విధానంలో మార్పులు చేస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

**బలమైన ప్రజామోదం, వేగవంతమైన నిర్ణయాలు**

ప్రజలే నేరుగా ఎన్నుకోవడం వల్ల నాయకత్వానికి బలమైన ప్రజామోదం ఉంటుందని మంత్రి తెలిపారు. దీనివల్ల వేగంగా నిర్ణయాలు తీసుకోవడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పట్టణ ప్రణాళిక వంటి దీర్ఘకాలిక అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలవుతుందని వివరించారు.

**సమన్వయం, అభివృద్ధికి ప్రోత్సాహం**

వివిధ ప్రభుత్వ శాఖల మధ్య మెరుగైన సమన్వయంతో పనులు వేగవంతం అవుతాయని మంత్రి పేర్కొన్నారు. పట్టణాల్లో పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి, రాజకీయ ప్రభావం తగ్గించి సమర్థవంతంగా పాలన అందించేందుకు ఈ చట్ట సవరణ దోహదపడుతుందని తెలిపారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# మారుతున్న సవాళ్లకు అనుగుణంగా పోలీసు సిబ్బంది పునర్వ్యవస్థీకరణ: డిజిపి సి. వి. ఆనంద్

**- ట్రాఫిక్, రోడ్డు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం**
**- గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఎస్ఐబీ నుంచి 513 మంది ఇతర విభాగాలకు బదిలీ**
**- డ్రగ్స్, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై ప్రత్యేక దృష్టి**
**- రెండు నెలల అటాచ్‌మెంట్ అనంతరం సిబ్బందికి కొత్త బాధ్యతలు**

హైదరాబాద్, ఆగస్టు 19: జన తెలంగాణ
మారుతున్న నేర స్వభావం, ప్రజా భద్రతకు ఎదురవుతున్న కొత్త సవాళ్లకు అనుగుణంగా తెలంగాణ పోలీసు శాఖలో మానవ వనరులను పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు తెలంగాణ పోలీస్ అకాడమీ లో బుధ వారం జరిగిన సమావేశంలో డిజిపి సి. వి. ఆనంద్ తెలిపారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాదం ప్రధాన సవాళ్లుగా ఉండగా.. ప్రస్తుతం డ్రగ్స్, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, పెట్టుబడి మోసాలు, ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత, ఆహార కల్తీ వంటి అంశాలు పోలీసులకు కొత్త సవాళ్లుగా మారాయని చెప్పారు.

### 513 మందికి కొత్త బాధ్యతలు

గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఎస్ఐబీ తదితర ప్రత్యేక విభాగాల నుంచి 513 మంది సిబ్బందిని ఎనిమిది విభాగాలకు అవసరాలకు అనుగుణంగా కేటాయించారు. వీరిలో ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు, 22 మంది ఎస్ఐలు, 14 మంది ఏఎస్ఐలు, 84 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 388 మంది కానిస్టేబుళ్లు ఉన్నారు.
అత్యధికంగా 224 మందిని ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్డు భద్రత విభాగానికి కేటాయించారు. ఆహార కల్తీ, డ్రగ్ కంట్రోల్‌కు 80 మంది, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు 79 మంది, సివిల్ సప్లయిస్‌కు 28 మంది, డిజిపి కార్యాలయం--టి-స్పార్క్‌కు 27 మంది, ఏసీబీ, సీఐడీ, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు 25 మంది చొప్పున కేటాయించారు.

### రెండు నెలల అటాచ్‌మెంట్ తర్వాత..

కొత్త బాధ్యతలు అప్పగించే ముందు సిబ్బందిని వివిధ విభాగాల్లో రెండు నెలల పాటు అటాచ్‌మెంట్‌పై పనిచేయించామని డిజిపి తెలిపారు. ప్రభుత్వ అనుమతితో ఆయా విభాగాల్లో పోస్టుల ఏర్పాటు ఆధారంగా తుది కేటాయింపులు చేశామన్నారు. సిబ్బంది విద్యార్హతలు, అనుభవం, నేపథ్యాన్ని పరిశీలించడంతో పాటు వ్యక్తిగతంగా



ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు చెప్పారు. కొత్త విభాగాల విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ పోలీస్ అకాడమీలో 11 రోజుల ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు.

### తీవ్రవాదం నుంచి సైబర్ నేరాల వరకు..

తెలంగాణలో 1980, 1990 దశకాల్లో వామపక్ష తీవ్రవాదం తీవ్రంగా ఉండేదని డీజీపీ గుర్తుచేశారు. అప్పటి పరిస్థితుల్లో ప్రత్యేక పోలీసు బలగం అవసరమై 1987లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయాంలో కేఎస్ వ్యాస్ నేతృత్వంలో ప్రత్యేక విభాగం ఏర్పడిందని తెలిపారు. అదే క్రమంలో గ్రేహౌండ్స్ రూపుదిద్దుకుందని చెప్పారు. గ్రేహౌండ్స్, ఎస్ఐబీ తదితర విభాగాలు మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. 2017 తర్వాత తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయని, అయితే ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్ తదితర రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల కర్రెగుట్టల ప్రాంతాన్ని సందర్శించిన సందర్భంగా అక్కడ మౌలిక వసతుల కొరత స్పష్టంగా కనిపించిందని, కొన్ని ప్రాంతాల్లో రహదారులు, పాఠశాలలు, వైద్య సదుపాయాలు ఇంకా మెరుగుపడాల్సి ఉందన్నారు.
2007లో హైదరాబాద్‌లో లుంబినీ పార్క్, చార్మినార్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో ప్రత్యేక కౌంటర్ టెర్రరిజం సామర్థ్యాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఏర్పడిందని, దాని ఫలితంగా ఆక్టోపస్ వంటి ప్రత్యేక విభాగాలు అభివృద్ధి చెందాయని డిజిపి వివరించారు.

### విద్యార్థులపై డ్రగ్స్ పంజా

యువతలో డ్రగ్స్ వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమని డిజిపి సి వి ఆనంద్ అన్నారు. గతేడాది 835 మంది విద్యార్థుల్లో డ్రగ్స్ ఆనవాళ్లు గుర్తించినట్లు తెలిపారు. మరో విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అధ్యయనంలో సుమారు 70 శాతం మంది విద్యార్థులు డ్రగ్స్‌కు గురైనట్లు తేలిందని చెప్పారు. డ్రగ్స్ సరఫరా గొలుసును పూర్తిగా అడ్డుకోవడంతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యా సంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలను ఇప్పుడే కాపాడుకోకపోతే భవిష్యత్తులో పరిస్థితి మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

### సైబర్ నేరాల్లో రూ.1,750 కోట్ల నష్టం

సైబర్ నేరాలు మరో ప్రధాన సవాలుగా మారాయని డిజిపి తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్, పెట్టుబడి మోసాలు, నకిలీ యాప్‌ల ద్వారా మోసాలు పెరుగుతున్నాయని చెప్పారు. గత ఏడాది తెలంగాణలో సైబర్ నేరాల కారణంగా సుమారు రూ. 1,750 కోట్ల ఆర్థిక నష్టం జరిగినట్లు తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక విభాగాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### రోడ్డు భద్రతకు పెద్దపీట

తాజా పునర్వ్యవస్థీకరణలో రోడ్డు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు డీజీపీ తెలిపారు. గత ఏడాది తెలంగాణలో రోడ్డు ప్రమాదాల్లో సుమారు 8 వేల మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, అమలును మరింత బలోపేతం చేసేందుకు 224 మంది సిబ్బందిని ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్డు సేఫ్టీ విభాగానికి కేటాయించినట్లు తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటికి సంబంధించిన ఇంజినీరింగ్ లోపాలను సరిదిద్దేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖలతో కలిసి పనిచేస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక రోడ్డు భద్రత కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

### క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న సిబ్బంది నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని డీజీపీ సూచించారు. శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవడంతో పాటు విధుల్లో నిర్లక్ష్యానికి తావివ్వకూడదన్నారు. కొత్త బాధ్యతలకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకుని క్రమశిక్షణతో, వృత్తి నైపుణ్యంతో పనిచేయాలని సూచించారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల్లో ఫీల్డ్ ఆపరేషన్లు, నిర్వహణ, శిక్షణ తదితర అవసరాలకు సరిపడా సిబ్బందిని కొనసాగించినట్లు డిజిపి తెలిపారు. మూడు నెలల అనంతరం సిబ్బంది అవసరాలు, పనితీరును మరోసారి సమీక్షిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఆక్టోపస్, సీఐడీ, ఎస్ఐబీ, ఇంటెలిజెన్స్ తదితర ప్రత్యేక విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## 54వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**
**నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**
**కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం**

కరీంనగర్ ఆగస్టు 19 జన తెలంగాణ



కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ 54వ డివిజన్‌లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఖ×ణఖీ నిధులతో చేపట్టనున్న జజ రోడ్డు, ాఔ+ పైపులైన్ పనులకు, అలాగే మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న =జజ డ్రైన్ పైప్‌లైన్ నిర్మాణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు కరీంనగర్ నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను సమన్వయంతో పూర్తి చేసి, కాలనీల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు స్థానిక కార్పొరేటర్ గొట్టుముక్కల ఉమారాణి వెంకటరమణ కార్పొరేటర్లు వంగల పవన్ గారు, బండ రమణారెడ్డి బోయినపల్లి ప్రవీణ్ రావు తాటి ప్రభావతి గారు, మాసం గణేష్ గుగ్గిళ్లపు రమేష్ , గాజా శివరాం ఎన్నం ప్రకాష్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 83 గోవా మద్యం బాటిల్ లో పట్టివేత..



హైదరాబాద్ ఆగస్టు 19 జన తెలంగాణ
డిటిఎఫ్ షేర్ లింగంపల్లి, ఎస్ హెచ్ ఓ శేర్లింగంపల్లి, పటాన్చెరు ఎక్సైజ్ పోలీసులు టైమ్స్ కలిసి మియాపూర్ ఎక్స్ రోడ్, మాతంగి టోల్ ప్లాజా వద్ద ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గోవాను కార్లలో ఇతర వాహనాల్లో వస్తున్న 83 మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యం బాటిల్ల విలువ రూ. 1,50,000 గా ఉంటుందని అంచనా వేశారు. మద్యం బాటిళ్లపై కేసు నమోదు చేసి నట్లు శంషాబాద్ ఈఎస్ రాధాకృష్ణారావు తెలిపారు.

# వ్యవసాయంలో పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పించిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ

మహబూబ్‌నగర్, ఆగస్టు 19, జన తెలంగాణ
వ్యవసాయ రంగంలో రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు స్థిరమైన వ్యవసాయాభివృద్ధి సాధించేందుకు పంటల వైవిధ్యీకరణ (జతీశీజూ ణఱఙవతీంఱటఱషఔఱశీఅ), కూరగాయల సాగు, ఉద్యాన పంటలు మరియు అధిక దిగుబడుల సాధనపై రైతులు దృష్టి సారించాలని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ సూచించారు. ఈ రోజు మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని షేర్‌పల్లి గ్రామంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులు, సర్పంచ్‌లు మరియు ప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎండీ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, మార్కెట్ అవసరాలు, నీటి లభ్యత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు సంప్రదాయ పంటలతో పాటు కూరగాయలు, ఉద్యాన పంటలు, అధిక విలువ కలిగిన పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా



రైతులు అధిక ఆదాయం పొందడమే కాకుండా వ్యవసాయంలో స్థిరత్వాన్ని సాధించవచ్చని తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, శాస్త్రీయ సాంకేతికతలు, ప్రభుత్వ శాఖలు అందించే మార్గదర్శకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వ్యవసాయంతో పాటు ఉద్యానవనం, పట్టు పరిశ్రమ వంటి అనుబంధ రంగాలను కూడా ఆదాయ వనరులుగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకుని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, పంటల వైవిధ్యీకరణ, ఉద్యాన పంటల సాగు, నూతన సాంకేతికతల వినియోగం ద్వారా రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం కావచ్చని తెలిపారు. జిల్లాలో ఉద్యానవన రంగ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా ఉద్యానవన శాఖ మరియు పట్టు పరిశ్రమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో పంటల వైవిధ్యీకరణ, కూరగాయల సాగు, అధిక దిగుబడుల సాధనపై అవగాహన పెంపొందించి స్థిరమైన వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూత్పూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ తనిఖీ చేసిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ

హైదరాబాద్ ఆగస్టు 19 జన తెలంగాణ

**విద్యుత్ సరఫరా నాణ్యత, లోడ్ నిర్వహణపై అధికారులకు కీలక సూచనలు**




టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను జిల్లా కలెక్టర్ శ్రీమతి ఖుష్బూ గుప్తాతో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్ పనితీరు, విద్యుత్ సరఫరా పరిస్థితులు, వినియోగదారులకు అందుతున్న సేవలపై సీఎండీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. సబ్‌స్టేషన్‌పై ప్రస్తుతం ఉన్న విద్యుత్ లోడ్, గరిష్ట డిమాండ్ సమయంలో తీసుకుంటున్న చర్యలు, విద్యుత్ సరఫరా స్థితిగతులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉన్న సామర్థ్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సబ్‌స్టేషన్ పరిధిలో ఎన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా జరుగుతోందో, ఆయా ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలు, తక్కువ వోల్టేజీ సమస్యలు లేదా ఇతర సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలపై వివరాలు సేకరించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వినియోగం పెరుగుతున్ననేపథ్యంలో వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సబ్‌స్టేషన్లు మరియు ఫీడర్ల పనితీరును నిరంతరం సమీక్షించాలని సీఎండీ ఆదేశించారు. వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ మరియు సురక్షిత విద్యుత్ సరఫరా అందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా అవసరమైన నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల విద్యుత్ సరఫరా పరిస్థితులు, లోడ్ వివరాలు, సాంకేతిక సమస్యలు, భవిష్యత్ అవసరాలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సీఎండీకి వివరించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి చేపడుతున్న చర్యలపై కూడా చర్చించారు. ఈ తనిఖీలో టీజీఎస్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ భీమనాయక్, డివిజనల్ ఇంజనీర్ చంద్రమౌళి, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో ముఖాముఖి విశేష స్పందన

**భారీగా తరలివచ్చిన ప్రజలు**

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం
సమస్య పరిష్కారం అయ్యే వరకు పర్యవేక్షణ.. ప్రజల వద్దకే పాలన
వినతులపై సంబంధిత అధికారులకు ఆదేశాలు
హౌస్ అరెస్టులపై బీఆర్ఎస్ నేతల మాటలు సిగ్గుచేటు
2014--2023లో ప్రతిపక్ష నేతలను ఇంటి నుంచి బయటకు రానిచ్చారా?
నాడు నిర్బంధాలు.. నేడు ప్రజల వద్దకే పాలన
సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
---------------

హైదరాబాద్, ఆగస్టు 19: జన తెలంగాణ
ప్రజా సమస్యలను నేరుగా విని, వాటికి సత్వర పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం (గ్రాఎణ), సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా.. ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు.
బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమంలో మంత్రి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమం అనంతరం గాంధీభవన్‌లో మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు.
రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రికి ప్రతి వినతిని పరిశీలించిన మంత్రి.. సంబంధిత శాఖలు, అధికారులు, జిల్లా యంత్రాంగానికి వాటిని పంపించి, నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధి సాగాలి.

**ఎమ్మెల్యే గంగుల కమలాకర్**
**మున్సిపల్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం**

కరీంనగర్ ఆగస్టు 19 జన తెలంగాణ
పారిశుద్ధ్యం, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం
ప్రతీ డివిజన్‌కు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి
నగర అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు తీసుకెళ్లాలని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. పార్టీలకు తావు లేకుండా కేవలం నగర అభివృద్ధి ఒక్కటే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా



కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ కపుల్ దేశాయ్ మరియు ఇంజనీర్ అధికారులతో కలిసి నగర అభివృద్ధిపై ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో ప్రస్తుతం నెలకొన్న వివిధ ప్రజా సమస్యలపై చర్చించి, వాటికి తక్షణ పరిష్కారం చూపే దిశగా అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. పారిశుద్ధ్యం, విద్యుత్ నిర్వహణ: నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ ఎక్కడా లోపించకుండా ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ సదుపాయాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో వర్షపు నీటితో లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ముందస్తుగా అప్రమత్తం కావాలన్నారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. విలీన గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ : నగరంలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, ఆయా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మౌలిక వసతులు కల్పించాలని చొరవ చూపాలని చెప్పారు. నిధుల సమాన పంపిణీ: స్మార్ట్ సిటీ, యూడీఐఎఫ్ (ఖణ×ఖీ), యూసీఎఫ్ (ఖజఖీ) నిధులను ఏ ఒక్క డివిజన్‌కు పరిమితం చేయకుండా... ప్రతి డివిజన్‌కూ సమానంగా కేటాయించి సమగ్రంగా అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు నలువాల రవీందర్, గుగ్గిల్లపు జయశ్రీ, సుధగోని మాధవి, జమ్ము, యూసుఫ్, అలీ, గడ్డి ప్రదీప్, మల్లేశం, పలువురు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం ఆగస్ట్ 20, 2026

# SPORTS

బుధవారం | 19 ఆగస్టు 2026

1st TEST, శ్రీలంక vs భారత్

| శ్రీలంక | భారత్ |
|---|---|
| 183 | 246 |
| (1st Innings) | (1st Innings) |

భారత్ గెలుపు
165 పరుగుల తేడాతో

(మ్యాచ్ హైలైట్స్)

భారత్ ఘన విజయం.. 165 పరుగుల తేడా

మానవ్ సుతార్ 10 వికెట్లు.. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్

దేవదత్ పడిక్కల్ సెంచరీతో అదరగొట్టాడు

భారత్ బౌలర్లు లంక బ్యాటింగ్ ను చిత్తు చేశారు

డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ 5వ స్థానంలోనే

డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టిక (2023-25)

| స్థానం | జట్టు | మ్యాచ్‌లు | విజయ శాతం | పాయింట్లు |
|---|---|---|---|---|
| 1. | ఆస్ట్రేలియా | 3 | 100.00 | 36 |
| 2. | దక్షిణాఫ్రికా | 2 | 75.00 | 24 |
| 3. | శ్రీలంక | 2 | 66.67 | 16 |
| 4. | న్యూజిలాండ్ | 3 | 55.56 | 20 |
| 5. | భారత్ | 4 | 53.33 | 32 |

(మధింత మ్యాచ్‌లు పెండింగ్)




## టెస్టు విజయాలు

# అంత సులభంగా రావు: శుభ్‌మన్ గిల్

శ్రీలంకతో తొలి టెస్టులో 165 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం




**గాల్:** శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో భారత్ 165 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో టీమిండియా ఐదో స్థానంలోనే కొనసాగుతున్నప్పటికీ.. విజయాల శాతాన్ని 53.33 కి పెంచుకుంది. ఈ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఇంకా ఎనిమిది మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. అందులో ఆరు మ్యాచ్‌లు గెలిస్తే భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ చేరడానికి మెరుగైన అవకాశాలుంటాయి.

"ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరడం మా అంతిమ లక్ష్యం. టెస్టు విజయాలు అంత సులభంగా రావు. ఈ గెలుపు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. మాకు ఇది ఎంతో సంతృప్తికరమైన విజయం. మేము ఈ మ్యాచ్‌లో మెరుగైన స్థితిలోనే ఉన్నప్పటికీ వాతావరణ పరిస్థితుల వల్ల (వర్షం వల్ల) కారణంగా మ్యాచ్ కొనసాగుతుందో లేదోనన్న ఆందోళన కలిగింది. కానీ, మా బౌలర్లు మ్యాచ్‌ను వేగంగా ముగించారు."

-- శుభ్‌మన్ గిల్, భారత్ కెప్టెన్

### గాల్ సూపర్ ఫేసార్ మానవ్ సుతార్.. ఆ రికార్డులు బ్రేక్!




లంకతో తొలి టెస్టులో 10 వికెట్లు పడగొట్టి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన యువ ఆల్రౌండర్ మానవ్ సుతార్‌పై శుభ్‌మన్ ప్రశంసలు కురిపించాడు. సుతార్ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడని, చాలా మంది భవిష్యత్తుతో పాటు భారత్‌కు అండగా నిలుస్తాడని విశ్వాసం వ్యక్తం చేశాడు.

మానవ్ సుతార్: మ్యాచ్‌లో
10 వికెట్లు (6/31 & 4/49)

మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్:

### సెంచరీ హీరో దేవదత్ పడిక్కల్‌పై ప్రశంసలు

దేవదత్ పడిక్కల్ సెంచరీతో పాటు అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. సెంచరీలు సాధించడం ముఖ్యం. కానీ కేవలం సెంచరీతోనే ఆగిపోకుండా అతను భారీ స్కోరు చేశాడు. పడిక్కల్ అద్భుత పంటిన్స్ వికెట్లు. దీంతో ఇన్నింగ్స్‌లోనూ ఆకట్టుకున్నాడు. అతను బ్యాటింగ్ చేసిన తీరు, అధిపత్యం ప్రదర్శించిన విధానం చూడటానికి చాలా బాగుంది.

| దేవదత్ పడిక్కల్: | | |
|---|---|---|
| | 1st Innings | 122 (103) |
| | 2nd Innings | 52 (67) |







# ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్..

# ప్రిక్వార్టర్స్‌కు సింధు, ఆయుష్ శెట్టి

దిల్లీ వేదికగా జరుగుతున్న ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత షట్లర్లు పి.వి.సింధు, ఆయుష్ శెట్టి ప్రిక్వార్టర్స్‌కు చేరారు. లక్ష్యసేన్, ఉన్నతి హుడాలకు చుక్కెదురైంది. మహిళల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో సింధు 21-16, 21-17 తేడాతో వెన్ యు జాంగ్ (కెనడా)ను మట్టికరిపించింది. ప్రిక్వార్టర్స్‌లో ప్రపంచ నంబర్ 3 వాంగ్ జీ యీతో సింధు తలపడనుంది. ఇక, పురుషుల సింగిల్స్‌లో ఆయుష్ శెట్టి 21-8, 21-10 తేడాతో దుమిందు అబేవిక్రమ (శ్రీలంక)పై విజయం సాధించి రౌండ్ ఆఫ్ 16కు దూసుకెళ్లాడు.
మరోవైపు, పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్‌ను గారెట్ టాన్ (అమెరికా) ఓడించాడు. 21-19తో తొలి గేమ్‌ను లక్ష్యసేన్ గెల్చుకోగా.. రెండో గేమ్‌ను 17-21 తేడాతో అమెరికా షట్లర్ సొంతం చేసుకున్నాడు. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో లక్ష్యసేన్ 17-21తో పోరాడి ఓడాడు. మహిళల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో యువ షట్లర్ ఉన్నతి హుడా కూడా పోరాడి ఓడింది. హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో 21-9, 11-21, 21-23తో మిచెల్ లీ (కెనడా) చేతిలో పరాజయం చవిచూసింది. పురుషుల డబుల్స్‌లో ఎంఆర్ అర్జున్-హరిహరన్ జంటకు చుక్కెదురైంది. రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో దక్షిణ కొరియా జంట కాంగ్ మిన్-హ్యుక్-కి డాంగ్-జు చేతిలో 17-21, 14-21 తేడాతో ఓటమి చవిచూసింది.
మిక్స్‌డ్ డబుల్స్ జోడీ తనీషా క్రాస్టో-ధృవ్ కపిల తమ రెండో రౌండ్ మ్యాచ్‌లో విజయం సాధించి ప్రిక్వార్టర్‌కు చేరుకున్నారు. భారత ద్వయం రౌండ్ ఆఫ్ 32 పోరులో 21-11, 21-11 తేడాతో మకావు జోడీ యోంగ్ ఐయోక్-ఎన్జి వెంగ్‌ని చిత్తు చేసింది. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్‌శెట్టి జోడీ కోర్టులోకి అడుగుపెట్టకుండానే రౌండ్ ఆఫ్ 16కు చేరింది. తొలి రౌండ్లో ఈ భారత జంటకు బై లభించగా.. రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో అలెగ్జాండర్ డన్, ఆడమ్ ప్రింగిల్ (స్కాట్లాండ్) తలపడాల్సి ఉండగా.. చివరి క్షణంలో స్కాటిష్ జంట వైదొలగడంతో సాత్విక్-చిరాగ్ ద్వయం తదుపరి రౌండ్‌కు అర్హత సాధించింది.

# హాకీ ప్రపంచ కప్..

# పాకిస్థాన్‌పై భారత్ విజయం

ఆమ్‌స్టెల్వీన్ (నెదర్లాండ్స్): హాకీ ప్రపంచకప్‌లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన పూల్ డి మ్యాచ్‌లో భారత్ 5-3 తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో భారత్ తదుపరి రౌండ్‌కు అర్హత సాధించగా.. పాక్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. హర్మన్‌ప్రీత్, అభిషేక్ చెరో రెండు గోల్స్ కొట్టి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించారు. తొలి అర్ధ భాగంలో భారత్ నాలుగు గోల్స్‌తో అదరగొట్టగా.. పాక్ రెండు గోల్స్ చేసింది. రెండో అర్ధ భాగంలో ఇరుజట్లు చెరో గోల్ మాత్రమే చేశాయి.



మ్యాచ్ ప్రారంభమైన 5వ నిమిషంలో హర్మన్‌ప్రీత్.. 11వ నిమిషంలో అభిషేక్ గోల్ చేశారు. రెండో క్వార్టర్‌లో హర్మన్‌ప్రీత్ (21వ), అభిషేక్ (24వ)మళ్లీ చెరో గోల్ కొట్టారు. మూడో క్వార్టర్‌లో హార్దిక్ సింగ్ (35వ నిమిషం) గోల్ చేయడంతో భారత్ ఆధిక్యం మరింత పెరిగింది. పాక్ తరఫున హన్నన్ షాహిద్ (22వ, 46వ), సుఫ్యాన్ ఖాన్ (24వ) గోల్స్ సాధించారు. ఆఖరి క్వార్టర్‌లో ప్రత్యర్థి జట్టు ఒత్తిడి పెంచడంతో మ్యాచ్ ఉత్కంఠభరితంగా మారింది. కానీ, భారత్ సంయమనం కోల్పోకుండా రెండు గోల్స్ ఆధిక్యాన్ని కాపాడుకుని విజయం సాధించింది.

జన తెలంగాణ వెండితెర టాక్స్
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం ఆగస్ట్ 20, 2026

# 'అమీర్ లోగ్' సినిమాలోని ప్రతీ కారెక్టర్‌కి ప్రాముఖ్యత ఉంటుంది - నటి వేధా

జన తెలంగాణ సినిమా

'అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై మాధవి రెడ్డి సోమ నిర్మించిన తొలి చిత్రం 'అమీర్ లోగ్'. ఈ మూవీకి రమణా రెడ్డి సోమ దర్శకత్వం వహించారు. ఈ సినిమాకి మనోహర్ రెడ్డి మంచురి సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంలో వీజ హరి, మనోజ్, శశిధర్ ప్రధాన పాత్రల్లో నటించగా.. వేధా జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయోగి కీలక పాత్రలు పోషించారు. రానా దగ్గుబాటి సంస్థ 'స్పిరిట్ మీడియా' ఈ మూవీని తెలుగులో ఆగస్ట్ 21న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోంది.

ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా నటి వేధా జలంధర్ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆమె చెప్పిన సంగతులివే..

## మీ జర్నీ గురించి చెప్పండి?

నేను 2019లోనే కెరీర్ ప్రారంభించాను. నేను చేసిన ఓ రెండు సినిమాలు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు వెళ్లాయి. కానీ అవి రిలీజ్ కాలేదు. ఆ తర్వాత నేను యాక్టింగ్ కోసం థియేటర్ కూడా నేర్చుకున్నాను. యాక్టింగ్ నేర్చుకోవడం, సినిమాలు చేస్తున్న ఈ జర్నీ నాకు ఎంతో నచ్చింది.

మీ పాత్ర ఎలా ఉంటుంది?

'అమీర్ లోగ్' సినిమాలో నా పాత్ర పక్కింటి అమ్మాయిలా ఉంటుంది. మహిళలకు స్ఫూర్తినిచ్చేలా నా కారెక్టర్ ఉంటుంది. మా అమ్మే నాకు స్ఫూర్తి. ఈ సినిమాలోని పాత్ర కూడా అలానే ఉంటుంది. ముక్కు సూటిగా ఉండటం, ఉన్నది ఉన్నట్టుగా చెప్పడం అనేది మా అమ్మ నుంచే నేర్చుకున్నాను. ఈ కారెక్టర్‌లో కూడా ఇలానే ఉంటాను.

'అమీర్‌లోగ్'లో అవకాశం ఎలా వచ్చింది?

'తిమ్మరాజుపల్లి టీవీ' చేసినట్టుగా మా దర్శకుడు రమణ గారికి తెలీదు. బషీర్ మాస్టర్ మాకు ఈ మూవీ ఆడిషన్స్ గురించి చెప్పారు. నేను ఆడిషన్‌కి వెళ్లాను. అక్కడ నేను బాగా పర్ఫామ్ చేయడంతో రమణ గారు వెంటనే ఓకే చెప్పారు.

ఇప్పటి వరకు 'అమీర్ లోగ్' చూసిన వారు మీకు ఇచ్చిన కాంప్లిమెంట్స్ ఏంటి?

'అమీర్ లోగ్' సినిమా చూసిన వారంతా నా పాత్ర గురించి మాట్లాడుకుంటారు. నా వర్క్ అందరికీ నచ్చుతోంది. నేను చేసింది ఒకటి, రెండు సినిమాలే అయినా అందరూ నన్ను గుర్తు పడుతున్నారు. పాత్రకు ప్రాధాన్యం ఉన్న చిత్రాలే చేయాలని అనుకుంటున్నాను. అందుకే ఆచితూచి పాత్రల్ని ఎంచుకుంటున్నాను.

'అమీర్ లోగ్' చిత్రంలో బిర్యానీ గురించే ఎక్కువగా ఉంటుందట?

'అమీర్ లోగ్' సినిమాలో బిర్యానీది మెయిన్ పాత్ర



అని చెప్పుకోవచ్చు. కథలో ఆ ఎలిమెంట్ బాగా కుదిరింది. మా చిత్రం అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది.

సింక్ సౌండ్‌తో వర్క్ చేయడం గురించి చెప్పండి?

నేను ఇది వరకే సింక్ సౌండ్‌తో ఓ ఫీచర్ ఫిల్మ్‌కి చేశాను. మనం ఎంత ప్రొఫెషనల్‌గా ఉన్నా.. చుట్టు పక్కల ఉన్న సౌండ్స్ కూడా రికార్డ్ అవుతుంటాయి. సెట్‌లో చాలా కష్టంగా అనిపిస్తుంది. కానీ ఈ చిత్రానికి అందరూ అద్భుతంగా సహకరించారు. బస్తీ వాళ్లు కూడా మాకు ఎంతో సపోర్ట్ చేశారు. రమణ గారి అత్త గారి ఏరియానే కాబట్టి మరింత ఎక్కువగా సహకరించారు (నవ్వుతూ).

ఆరేళ్లలో ఒకటి, రెండు చిత్రాలే బయటకు వచ్చాయన్న బాధ ఏమైనా ఉందా?

ఎన్ని సినిమాలు రిలీజ్ అయ్యాయి అనే నంబర్ కంటే.. మనల్ని ఆడియెన్స్ ఎంతలా యాక్సెప్ట్ చేశారు.. ఎలాంటి పాత్రల్ని ఎంచుకుంటున్నాం అనేదే ముఖ్యం అని నేను భావిస్తాను. అందుకే నా ఈ ఆరేళ్ల జర్నీలో నేను చేసిన పాత్రలు నాకు సంతృప్తినిచ్చాయి. మనం చేసిన వాటిలో ఎన్ని రిలీజ్ అవుతాయ్ అన్నది మన చేతుల్లో ఉండదు.

మ్యూజిక్ గురించి చెప్పండి?

స్మరణ్ గారి మ్యూజిక్ వల్ల మా చిత్రం పది మెట్లు పైకి ఎక్కినట్టు చెప్పుకోవచ్చు. ఆయన మాకు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. మేం సీన్స్‌లో చూపించలేని ఎమోషన్స్‌ని ఆయన బీజీఎంతో చెప్పారు. ఆయన మ్యూజిక్ మా సినిమాకి కీలకం.

'అమీర్ లోగ్'లోని ప్రధాన పాత్రధారుల గురించి చెప్పండి?

'అమీర్ లోగ్' సినిమాలోని ప్రతీ కారెక్టర్‌కి ఇంపార్టెన్స్ ఉంటుంది. అన్ని పాత్రలకు ఆడియెన్స్ కనెక్ట్ అవుతారు. హరి, మనోజ్, శశిలతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. సెట్లో అందరం కలిసి సరదాగా షూటింగ్ చేశాం.

టెక్నికల్ టీం గురించి చెప్పండి?

రమణరెడ్డి గారు మా అందరినీ ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారు. ప్రతీ సీన్ ఎలా ఉండాలి.. ఎలా కావాలి అన్నది క్లియర్‌గా వివరించేవారు. మేం డెమో షూట్ కూడా చేశాం. మాధవి రెడ్డి గారు పుట్టి పెరిగిన ఏరియాలోనే షూటింగ్ చేశాం. అక్కడ మా అందరినీ బాగా చూసుకున్నారు. మా డీఓపీ గారు తక్కువ మాట్లాడతారు, పని అద్భుతంగా చేస్తారు.

స్పిరిట్ మీడియా టీం, ఇతర సెలెబ్రిటీలు సినిమా చూసిన తర్వాత ఇచ్చిన కాంప్లిమెంట్స్ గురించి చెప్పండి?

మా సినిమాని స్పిరిట్ టీం చూసి అభినందించింది. మా ప్రీమియర్ చూసిన వీఎన్ ఆదిత్య గారు కూడా చాలా మెచ్చుకున్నారు. రెగ్యులర్ పాత్రల్లా కాకుండా అందరికీ కనెక్ట్ అయ్యే పాత్రలా ఉందని ఆయన అన్నారు. రమణ గారి రైటింగ్, మా పర్ఫామెన్స్‌కి సింక్ అయిందని అన్నారు.

భాష, యాస వల్ల ఏమైనా సమస్య వస్తుందా? అందరికీ అర్థం అవుతుందా?

భాష, యాసతో మా సినిమాకి ఎలాంటి సమస్య రాదు. ఎమోషన్ అనేది అందరికీ కామన్. ఎక్కడైనా ఎమోషన్ అనేది ఒకేలా ఉంటుంది. మా చిత్రం అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా, అన్ని ప్రాంతాల వారిని మెప్పించేలా ఉంటుంది.

# గ్రాండ్‌గా 'మోడ్రన్ మిస్సమ్మ' ఫస్ట్ సింగిల్ లాంచ్ ఈవెంట్

జన తెలంగాణ సినిమా

**'మోడ్రన్ మిస్సమ్మ' చూసిన ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తారు : 'వదల' నిర్మాత కిశోర్ నాయుడు**

**ఇప్పటి ట్రెండ్‌కు తగ్గ సినిమా 'మోడ్రన్ మిస్సమ్మ' : చిత్ర నిర్మాత చిరంజీవి పమిడి**

**ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు, సినిమా చేసి చూడు.. : చిత్ర దర్శకుడు సాయిబాబా**

**అందరూ రిలేట్ చేసుకునేలా 'మోడ్రన్ మిస్సమ్మ' ఉంటుంది : హీరో హర్ష నర్రా**




లాస్య అండ్ మిధున క్రియేషన్స్ బ్యానర్‌పై చిరంజీవి పమిడి, శివ పమిడి, కిరణ్ కుమార్ నల్లూరి, స్రవంతి నంబూరి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మోడ్రన్ మిస్సమ్మ'. సాయిబాబా కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. హర్ష నర్రా, తన్మయి ఖుషి, సిజు ఏఆర్, ప్రమోదిని, హారిక, డా.భద్రం, శివన్నారాయణ, రాకేష్ రాచకొండ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి శేషు రాజ్ దడ్డాల, విజయ్ పిడపా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఆదిత్య పాపిశెట్టి ఎడిటర్‌గా వ్యవహరిస్తుండగా, బాలకృష్ణ కొరియోగ్రఫీ చేస్తున్నారు. హరికృష్ణ జగురోతి స్క్రిప్ట్ డిపార్ట్‌మెంట్‌ను పర్యవేక్షిస్తున్నారు. సోమేష్ ఎరిపల్లి వీఎఫ్ఎక్స్ డైరెక్టర్‌గా, జి. పవన్ కళ్యాణ్ సౌండ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఈ చిత్రానికి ఉప్పుతొల్ల బాబు (బాబీ) ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

బుధవారం ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ సింగిల్‌ను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో గ్రాండ్‌గా విడుదల చేశారు. సంగీత దర్శకుడు గోపీ సుందర్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు కిట్టు విస్సప్రగడ ఆకట్టుకునే సాహిత్యం అందించారు. 'బెటర్ బీ ఏ మిస్సమ్మ' అంటూ సాగిన పాటలో హీరో సంప్రదాయ పంచెకట్టులో కనిపిస్తుండగా, హీరోయిన్ తన్మయి ట్రెడిషనల్ డ్రెస్‌లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. హీరోయిన్ పెళ్లి వద్దంటూ పాడుకునే ఈ పాట మహిళకు కనెక్ట్ చేసేలా ఉంటుంది.

ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌కు అతిథిగా హాజరైన 'వదల' చిత్ర నిర్మాత కిశోర్ నాయుడు మాట్లాడుతూ .." రీసెంట్‌గా ఈ సినిమా ప్రీమియర్ చూశా. సినిమా చూసేటప్పుడు నేను లోపాలు మాత్రమే వెతుకుతాను. కానీ ఇందులో ఏ ఒక్కటి దొరకలేదు. ఖచ్చితంగా ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తారు. ముఖ్యంగా ఇందులోని భద్రం పాత్ర చాలా హిలేరియస్‌గా ఉంటుంది' అని అన్నారు.

హీరో హర్ష నర్రా మాట్లాడుతూ.."మిస్సింగ్, రోటి కపడా రొమాన్స్ తర్వాత ఇది నా మూడో సినిమా. ఆ రెండు చిత్రాలు కమర్షియల్‌గా పెద్దగా ఆడలేదు. అయినా నా పోరాటం ఆగదు. కష్టపడుతూనే ఉంటాను. ఈ సినిమా కష్టపడి కాకుండా ఇష్టపడి చేశాం. టీమ్ అంతా ఫ్రెండ్స్‌లా మూవీ చేశాం. తన్మయి చాలా బాగా నటించింది. ఈ పాట విషయంలో గోపీ సుందర్ గారు మంచి మ్యూజిక్ ఇచ్చారు. కిట్టు విస్సాప్రగడ గారు రాసిన లిరిక్స్ అందరూ రిలేట్ చేసుకునేలా ఉంటాయి. అలాగే సినిమా కూడా అందరికీ రిలేట్ అవుతుంది" అని చెప్పారు.

హీరోయిన్ తన్మయి ఖుషి మాట్లాడుతూ "'23' మూవీ తర్వాత నటించిన సినిమా ఇది. నాగార్జున గారి మన్మథుడు చిత్రంలోని 'వద్దురా సోదరా' అనే సాంగ్ అప్పట్లో మగవాళ్లకు కనెక్ట్ అయినట్టు, ఇప్పుడు మా చిత్రంలోని ఈ సాంగ్ అమ్మాయిలకు కనెక్ట్ అవుతుంది. దర్శకుడు అమ్మాయిల పాయింట్స్ ఆఫ్ వ్యూలో ఈ కథను రాయడం చాలా సంతోషంగా ఉంది. నా క్యారెక్టర్ ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది" అని చెప్పారు.

డైరెక్టర్ సాయి బాబా మాట్లాడుతూ.. "ఈ సాంగ్‌కు మంచి రెస్పాన్స్ రావడం ఆనందంగా ఉంది. ఇళ్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు.. అని పెద్దలు చెబుతుంటారు కదా.. దానికి నేనొక ఒకటి యాడ్ చేద్దామనుకుంటున్నా. సినిమా చేసి చూడు అని. ఈ మూడింటిలో అదే కష్టం ఉంటుంది అని నమ్ముతున్నా. ఈ జర్నీలో నాకు సపోర్ట్ చేసిన టెక్నీషియన్స్, ఆర్టిస్టులు, నిర్మాత గారికి థ్యాంక్స్. 'మిస్సమ్మ' లాంటి క్లాసిక్ టైటిల్ పెట్టాలంటే కొంచెం ధైర్యం కావాలి. గతంలో వచ్చిన ఎన్టీఆర్ గారి 'మిస్సమ్మ', భూమిక గారి 'మిస్సమ్మ' ఈ రెండు చాలా అడ్వాన్స్ మూవీస్. మా సినిమాలో కూడా అలాంటి దమ్ము ఉందని నమ్మాం. నేను రాసినదానికంటే మా ఆర్టిస్టుల పెర్ఫార్మెన్స్‌తో మోడ్రన్ మిస్సమ్మ అనే టైటిల్ పెట్టొచ్చు అని నిరూపించారు. గోపీ సుందర్ గారి మ్యూజిక్ సినిమాకు మరింత ప్లస్ అవుతుంది. ఈ సినిమా ద్వారా పెళ్లి వద్దు అని చెప్పడం లేదు.. పెళ్లి చేసుకోవాలంటే ఏం కావాలో తెలుసుకోవాలంటే మా సినిమా చూడాల్సిందే" అని చెప్పారు.

నిర్మాత చిరంజీవి పమిడి మాట్లాడుతూ.. "మా బ్యానర్‌లో 'కాలింగ్ సహస్ర' తర్వాత వస్తోన్న రెండో చిత్రమిది. ఆ చిత్రానికి మేం ఊహించిన రిజల్ట్ రాలేదు. ఈ చిత్రానికి మాత్రం మంచి ఆదరణ దక్కుతుందని నమ్ముతున్నా. మా హీరో హర్ష చాలా బాగా పెర్ఫార్మ్ చేశాడు. హీరోయిన్ కూడా అంతే బాగా నటించారు. రెండేళ్ల క్రితం ఈ జర్నీ స్టార్ట్ చేశాం. ఇప్పుడు ట్రెండ్‌కు తగ్గట్టుగా మూవీ తీయాలనుకున్నాం. మంచి అవుట్‌పుట్ వచ్చింది. అనుకున్న టైమ్‌లో అనుకున్న బడ్జెట్‌తో సినిమా పూర్తి చేశాం. అదే మా మొదటి సక్సెస్‌గా భావిస్తున్నాం. ఈ సినిమాకు వర్క్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్"అని అన్నారు.

డివోపీ శేషు మాట్లాడుతూ.. తన లైఫ్‌లో ఇదొక ఇంపార్టెంట్ చాప్టర్ అని, టీమ్ అందరి హార్డ్ వర్క్‌తో మంచి అవుట్‌పుట్ వచ్చింది అని అన్నారు. ఈ మూవీ టైటిల్ సాంగ్ కంపోజ్ చేయడం చాలా ఆనందంగా ఉందని కొరియోగ్రాఫర్ బాలకృష్ణ అన్నారు.

సినిమా పేరు : మోడ్రన్ మిస్సమ్మ
బ్యానర్ : లాస్య అండ్ మిధున క్రియేషన్స్
నటీనటులు : హర్ష నర్రా, తన్మయి ఖుషి, సిజు ఏఆర్, ప్రమోదిని, హారిక, డా.భద్రం, శివన్నారాయణ, రాకేష్ రాచకొండ తదితరులు..
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : సాయి బాబా
నిర్మాతలు : చిరంజీవి పమిడి, శివ పమిడి, కిరణ్ కుమార్ నల్లూరి, స్రవంతి నంబూరి
సినిమాటోగ్రాఫర్ : శేషు రాజ్ దడ్డాల, విజయ్ పిడప
సంగీతం : గోపీ సుందర్
ఎడిటర్ : ఆదిత్య పాపిశెట్టి
కొరియోగ్రఫీ : బాలకృష్ణ
స్క్రిప్ట్ డిపార్ట్‌మెంట్ : హరికృష్ణ జగురోతి
గీత రచయిత : కిట్టు విస్సాప్రగడ
వీఎఫ్ఎక్స్ డైరెక్టర్ : సోమేష్ ఎరిపల్లి
సౌండ్ డిజైన్ : జి. పవన్ కళ్యాణ్
కలరిస్ట్ : నితీష్ మిశ్ర
మేకప్ చీఫ్ : పున్నం రాజు
కో -డైరెక్టర్ : అపేంద్ర
అసోసియేట్ డైరెక్టర్ : హరికృష్ణ జగురోతి
అసిస్టెంట్ డైరెక్టర్స్ : వినయ్ తోపురి, శివ నాగ సాయి, గౌరవ్
అసోసియేట్ ఎడిటర్స్ : రాము, శివ సుందరనీది
పోస్ట్ ప్రొడక్షన్ : అరేటే ప్రొడక్షన్స్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ఉప్పుతొల్ల బాబు (బాబీ)
పబ్లిసిటీ డిజైన్స్ : దివా పెద్దవీటి
స్టిల్స్ : స్వయంకృషి కెమెరా రెంటల్స్
పీఆర్వో : హర్ష

# సినిమా టికెట్ ధరలు, థియేటర్ల నిర్వహణపై కీలక ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

**సింగిల్ థియేటర్లు, మల్టీప్లెక్స్ నిర్దిష్టమైన టికెట్ ధరలు ఖరారు**

జన తెలంగాణ సినిమా

నాన్ ఏసీ థియేటర్లలో నాన్ ప్రీమియంలో కనిష్ఠంగా రూ.30, గరిష్ఠంగా రూ.70, ప్రీమియంలో కనిష్ఠంగా రూ.50, గరిష్ఠంగా రూ.100

ఏసీ థియేటర్లలో నాన్ ప్రీమియంలో కనిష్ఠంగా రూ.50, గరిష్ఠంగా రూ.150

ఏసీ థియేటర్లలో ప్రీమియంలో కనిష్ఠంగా రూ.100, గరిష్ఠంగా రూ.200

స్పెషల్ థియేటర్లలో నాన్ ప్రీమియంలో కనిష్ఠంగా రూ.100, గరిష్ఠంగా రూ.250 ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

# ప్రొడ్యూసర్స్ ధీరజ్ మొగిలినేని, గిరిబాబు వల్లభనేని, డైరెక్టర్ పల్నాటి సూర్యప్రతాప్ కాంబో క్రేజీ మూవీ నుంచి యంగ్ ప్రామిసింగ్ హీరో సంగీత్ శోభన్ బర్త్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్

**ఈ నెల 23న టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేయబోతున్న మేకర్స్**

జన తెలంగాణ సినిమా




మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ మూవీస్ తో యూత్ ఆడియెన్స్ లో తనకుంటూ ఓ స్పెషల్ ఫాలోయింగ్ సంపాదించుకున్న యంగ్ ప్రామిసింగ్ హీరో సంగీత్ శోభన్, వరుస హిట్స్ అందుకుంటున్న నిర్మాత ధీరజ్ మొగిలినేని, న్యూ యాస్పరెంట్ ప్రొడ్యూసర్ గిరిబాబు వల్లభనేని, టాలెంటెడ్ డైరెక్టర్ పల్నాటి సూర్యప్రతాప్ కాంబోలో ఓ క్రేజీ మూవీ తెరకెక్కుతోంది. సరికొత్త ట్రెండీ లవ్ స్టోరీతో రూపొందుతున్న ఈ సినిమాలో అనస్వర రాజన్ హీరోయిన్ గా నటిస్తోంది. శ్రీమతి శ్రావణి సమర్పణలో ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.3 గా నిర్మాణమవుతున్న ఈ చిత్రానికి లక్ష్మీ భూపాల్ రైటర్ గా వ్యవహరిస్తున్నారు.

ఈ రోజు హీరో సంగీత్ శోభన్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ చిత్రంలో మారుతి అనే పాత్రలో సంగీత్ శోభన్ నటిస్తున్నారు. బర్త్ డే పోస్టర్ చూస్తే – బుట్టలో ఆకుకూరలు తీసుకొస్తూ మిడిల్ క్లాస్ అబ్బాయి లుక్ లో సంగీత్ శోభన్ కనిపిస్తున్నారు. ఇలాంటి పొరుగింటి అబ్బాయి క్యారెక్టర్స్ సంగీత శోభన్ కు టైలర్ మేడ్ లా ఉంటూ ఆకట్టుకుంటాయి. ఈ చిత్ర టైటిల్ గ్లింప్స్ ను ఈ నెల 23న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఇష్టపడేలా ఈ సినిమా తెరపైకి రాబోతోంది.

నటీనటులు – సంగీత్ శోభన్, అనస్వర రాజన్, తదితరులు
టెక్నికల్ టీమ్
రైటర్ – లక్ష్మీ భూపాల్
సమర్పణ – శ్రీమతి శ్రావణి
బ్యానర్స్ – ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్, వి.జి.బి. ఎంటర్ టైన్ మెంట్
నిర్మాతలు – ధీరజ్ మొగిలినేని, గిరిబాబు వల్లభనేని
డైరెక్షన్ – పల్నాటి సూర్యప్రతాప్
పీఆర్ఓ – సురేష్ (ఎస్ కె మీడియా)

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775